www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -161 గురువారం 11 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

రక్షణ శాఖ భూములివ్వండి

రాజ్ నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి

హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం

మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్

రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ

లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం

రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ

చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి

న్యూఢిల్లీ, **సెప్టెంబర్ 10 ప్రజావినికిడి :**ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారుఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు..**మిగతాది 2లో...**

‘ఎక్సర్‌సైజ్ జాపడ్’

భారత్-రష్యా సైనిక విన్యాసాలు

ట్రంప్ హెచ్చరికలు బేఖాతరు..

రష్యాతో కలిసి సైనిక విన్యాసాలు ప్రారంభించిన భారత్

‘ఎక్సర్‌సైజ్ జాపడ్’ పేరుతో వారం రోజుల పాటు కసరత్తు

నిజ్నీ నగరంలో జరుగుతున్న సంయుక్త సైనిక విన్యాసాలు

న్యూఢిల్లీ, **సెప్టెంబర్ 10 ప్రజావినికిడి :**
అంతర్జాతీయంగా అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురవుతున్నప్పటికీ, భారత్ తన చిరకాల మిత్రుడు రష్యాతో స్నేహబంధాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపుతోంది. రష్యా నుంచి ఈరోజు ‘ఎక్సర్‌సైజ్ జాపడ్’ పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను ప్రారంభించాయి.రష్యాలోని నిజ్నీ నగరంలో ఉన్న ములినో ట్రైనింగ్ గ్రౌండ్‌లో ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. **మిగతాది 2లో...**

దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా ‘స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే’

రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో సీఈసీ కీలక భేటీ

జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా సవరణ

ఈసీ చర్యను సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనం

జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

సమీక్షా సమావేశంలో కెటిఆర్ వెల్లడి

హైదరాబాద్, **సెప్టెంబర్ 10 ప్రజావినికిడి :**అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటు-కు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. **మిగతా 2లో...**

ఆర్మీ చేతుల్లోకి నేపాల్ పాలన

రాజ్యాంగాన్ని తిరగారాయాలంటున్న జెన్ జడ్

సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్

ఖాట్మండ **సెప్టెంబర్10 (జర్నలిస్ట్ వార్త):** హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్-జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు.**మిగతా 2లో...**

రాజీనామా ప్రసక్తే లేదు..

ఏం చేసుకుంటారో చేసుకోండి: రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదని స్పష్టం చేసిన రాజాసింగ్

ఏం చేసుకుంటారో చేసుకోండంటూ ఎమ్మెల్యే వ్యాఖ్య

బీజేపీలో కొందరు నేతలు పదవుల కోసం చూస్తూ మాట్లాడటం లేదన్న రాజాసింగ్

పార్టీ తప్పు చేస్తే మాత్రం తాను ఎదురుతిరుగుతానని వెల్లడి

2లో.

వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు

సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష

హైదరాబాద్, **సెప్టెంబర్ 10 ప్రజావినికిడి :**ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు**మిగతాది 2లో...**

అవినీతి సొమ్మును కక్కిస్తాం

రాజకీయ కక్షసాధింపులకు తావు లేదు

మీడియాతో మంత్రి కోమటిరెడ్డి

2లో.

జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ రానట్టే

భారీ ఆదాయం కోల్పోవడమే

ప్రధాన అడ్డంకి అని వెల్లడి

స్పష్టం చేసిన కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు ఛైర్మన్ సంజయ్ అగర్వాల్

రాష్ట్రాలు అంగీకరిస్తేనే సాధ్యమన్న ఆర్థిక మంత్రి నిర్మల

2లో.

ఆర్మీ చేతుల్లోకి నేపాల్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడిని కలవనుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న భారత్.. సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంతో ఒక్కసారిగా పెల్లుబికిన ఆందోళనల తీవ్రతకు కేపీ శర్మ ఓలీ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్మీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్రమంలో సైనికులు రాజధాని కాఠ్‌మాండూ వీధుల్లో పహారా కాస్తున్నారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేపాల్ ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన దేశం భద్రతను పెంచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు- మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే'

(మొదటి పేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే%-%ఎస్ఐఆర్) చేపట్టనున్నట్లు గతంలోనే ప్రకటించిన ఎన్నికల సంఘం.. తాజాగా ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో బుధవారం కీలక సమావేశం నిర్వహించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘాల ప్రధాన అధికారులతో దేశ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మరికాసేపట్లో భేటీ కానున్నారు. బీహార్ లో ఇటీవల ఈ సర్వే చేపట్టి ఓటర్ జాబితాలో పెద్ద సంఖ్యలో అనర్హులను తొలగించిన విషయం తెలిసిందే. ఎన్నికల ముందు ఈ సర్వే చేపట్టడంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. దీనిపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, ఈసీ చర్య రాజ్యాంగబద్ధమేనని ధర్మాసనం సమర్థించింది.రాష్ట్రాల ఎన్నికల సంఘం అధికారులతో జరగనున్న సమావేశంలో ఈసీ సీనియర్ అధికారులు ఎస్ఐఆర్‌పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు సమాచారం. బీహార్ లో ఈ విధానాన్ని అమలు చేసిన తీరును ఆ రాష్ట్ర ఎన్నికల అధికారి వెల్లడించనున్నారు. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. వచ్చే ఏడాది తమిళనాడు, బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివర్లోనే దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.

'ఎక్సర్‌సైజ్ జాపద్' భారత్-రష్యా సైనిక విన్యాసాలు

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయంగా అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురవుతున్నప్పటికీ, భారత్ తన చిరకాల మిత్రుడు రష్యాతో స్నేహబంధాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపుతోంది. రష్యా నుంచి ఈరోజు 'ఎక్సర్‌సైజ్ జాపద్' పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను ప్రారంభించాయి.

రష్యాలోని నిజ్నీ నగరంలో ఉన్న ములినో ట్రైనింగ్ గ్రౌండ్‌లో ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. సెప్టెంబర్ 10 నుంచి 16వ తేదీ వరకు వారం రోజుల పాటు ఈ కసరత్తు కొనసాగుతుంది. ఇందుకోసం 65 మంది సభ్యులతో కూడిన భారత సైనిక బృందం ఇప్పటికే రష్యా చేరుకుంది. ఉగ్రవాద నిరోధక చర్యలు, సంప్రదాయ యుద్ధ రీతుల్లో ఆధునిక వ్యూహాలను పరస్పరం పంచుకోవడం ఈ విన్యాసాల ముఖ్య ఉద్దేశమని భారత రక్షణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కసరత్తు వల్ల ఇరు దేశాల మధ్య రక్షణ సంబంధాలు మరింత బలపడటంతో పాటు, పరస్పర విశ్వాసం, సహకారం మెరుగుపడతాయని పేర్కొంది.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర అసహనంతో ఉన్నారు. ఈ కారణంగానే భారత్‌పై ఆయన 50 శాతం సుంకాలను విధించారు. ఇటీవల జరిగిన ఎస్‌సీఓ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రత్యేకంగా సమావేశం కావడం ట్రంప్ ఆగ్రహాన్ని మరింత పెంచింది. ఈ క్రమంలో భారత్‌పై 100 శాతం సుంకాలు విధించాలని ఐరోపా దేశాలపై కూడా ఆయన ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.అయితే, ఈ అంతర్జాతీయ ఒత్తిళ్లను పట్టించుకోని భారత్, తన జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోంది. రష్యాతో మైత్రిని కొనసాగించాలనే తన నిబద్ధతను చాటుతూ తాజా సైనిక విన్యాసాలను చేపట్టినట్లు స్పష్టమవుతోంది.

రక్షణ శాఖ భూములివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా

తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు-, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు- సమాచారం.లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ-' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు-, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ రానట్టే

భారీ ఆదాయం కోల్పోవడమే ప్రధాన అడ్డంకి అని వెల్లడి

స్పష్టం చేసిన కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు చైర్మన్ సంజయ్ అగర్వాల్

రాష్ట్రాలు అంగీకరిస్తేనే సాధ్యమన్న ఆర్థిక మంత్రి నిర్మల

సెప్టెంబర్ 10 ప్రజావినికిడి :
దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న పెట్రోల్, డీజిల్‌లను వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) పరిధిలోకి తీసుకురావడంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఆదాయపరమైన చిక్కులను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతానికి ఈ రెండు ఇంధన ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం సాధ్యం కాదని కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) ఛైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ స్పష్టం చేశారు.

ప్రస్తుతం పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం, రాష్ట్ర ప్రభుత్వాలు విలువ ఆధారిత పన్ను (వ్యాట్) విధిస్తున్నాయి. ఈ రెండు పన్నుల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారీ స్థాయిలో ఆదాయం సమకూరుతోందని సంజయ్ అగర్వాల్ వివరించారు. ఈ నేపథ్యంలో, రాబడిని కోల్పోయే ప్రమాదం ఉన్నందున ఇప్పట్లో ఈ నిర్ణయం తీసుకోవడం కష్టమని ఆయన అభిప్రాయపడ్డారు.గత వారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఇదే విషయంపై స్పందించారు. చట్టపరంగా ఇంధనాలను జీఎస్టీ పరిధిలోకి తెచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని, అయితే తుది నిర్ణయం రాష్ట్రాల చేతుల్లోనే ఉందని ఆమె తెలిపారు. "రాష్ట్రాలు అంగీకరించి, జీఎస్టీ కౌన్సిల్‌లో పన్ను రేటుపై ఏకాభిప్రాయానికి వస్తే, దానిని చట్టంలో చేర్చడం జరుగుతుంది" అని ఆమె పేర్కొన్నారు.2017 జూలైలో జీఎస్టీని అమలు చేసినప్పటి నుంచి పెట్రోల్, డీజిల్, ఆల్కహాల్ వంటి ఉత్పత్తులను దాని పరిధి నుంచి మినహాయించారు. అనేక రాష్ట్రాలకు వాటి మొత్తం పన్ను రాబడిలో 25 నుంచి 30 శాతానికి పైగా ఆదాయం పెట్రో ఉత్పత్తులపై విధించే వ్యాట్ ద్వారానే వస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రాలు తమ కీలక ఆదాయ వనరును వదులుకోవడానికి సుముఖంగా లేకపోవడమే ఈ విషయంలో ప్రధాన అడ్డంకిగా మారింది.

జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం.

అందరూ కలిసికట్టు-గా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు- ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు- వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు-, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు- పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్బి ,విద్యుత్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్ ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ- తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హోం, ఆర్థికశాఖ అధికారులతో త్వరలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

రాజీనామా ప్రసక్తే లేదు..

ఏం చేసుకుంటారో చేసుకోండి: రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

సెప్టెంబర్ 10 ప్రజావినికిడి :
గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎమ్మెల్యే పదవికి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీనామా చేయబోనని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరేమి చేసుకుంటారో చేసుకోండంటూ తీవ్రంగా స్పందించారు. తన రాజకీయ వైఖరిపై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

తనను వరుసగా మూడుసార్లు గోషామహల్ నియోజకవర్గ ప్రజలే గెలిపించారని అన్నారు. రాష్ట్రస్థాయి బీజేపీ తనకు ఏ విధమైన మద్దతు ఇవ్వలేదని విమర్శించారు. ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా ఇచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు. తాను చెప్పిన మాటల్లో ఏమైనా తప్పు ఉందా అంటే బీజేపీ కార్యకర్తలను అడిగి తెలుసుకోవచ్చునని అన్నారు.

కొంతమంది పార్టీ పెద్దలకు భయపడి ఏమీ అనలేకపోతుండవచ్చునని రాజాసింగ్ అన్నారు. వారికి పదవి భయం ఉండవచ్చునని, కానీ తనకు ఎలాంటి పదవి ఆశ లేదని స్పష్టం చేశారు. తాను చేసే ప్రతి వ్యాఖ్య కార్యకర్తలకు మద్దతుగా ఉంటుందని అన్నారు.

తన వైఖరి భిన్నంగా ఉంటుందని రాజాసింగ్ స్పష్టం చేశారు. పార్టీ పెద్దలు ఎప్పుడు తప్పు చేసినా, తాను కచ్చితంగా ఎదురు తిరిగి ప్రశ్నిస్తానని ఆయన వెల్లడించారు. పార్టీ ప్రయోజనాల కంటే ప్రజల శ్రేయస్సే తనకు ముఖ్యమని, అందుకోసం ఎవరితోనైనా పోరాడతానని ఆయన పేర్కొన్నారు.

తనకు ఢిల్లీ పెద్దలు తరుచూ ఫోన్ చేసి మాట్లాడుతారని, తనకు అధిష్ఠానం పెద్దల ఆశీర్వాదం ఉందని ఆయన అన్నారు. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతానని వ్యాఖ్యానించారు. తాను ఎప్పటికీ బీజేపీ నేతనేనని, కానీ సెక్యులర్ వాదిని మాత్రం కానని స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో చేరేది లేదని తేల్చి చెప్పారు.

అవినీతి సొమ్మును కక్కిస్తాం

రాజకీయ కక్షసాధింపులకు తావు లేదు

మీడియాతో మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ **సెప్టెంబర్ 10 ప్రజావినికిడి :**కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ- కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. అవినీతి సొమ్మను రాబడతామని అన్నారు. బిఆర్ఎస్ నేతలు అవినీతిలో రాజ్యమేలారని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేసింని ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో కమిటీ- రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ - 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చినట్టు- ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

వినాయకుడి లడ్డును వేలం పాటలో కైవసం చేసుకున్న విద్యార్థులు..

ప్రజావినికిడి,(హైదరాబాద్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గణపతి వేడుకలు అంగరంగ వైభవంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు ఘనమైన పూజలు అందుకున్న గణనాథులు తన తల్లి గంగమ్మ ఒడిలోకి చేరారు.గణనాథుని చేతిలో నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డూకు వేలంలో ప్రత్యేక స్థానం ఉంటుంది.ఆ మహా ప్రసాదాన్ని సొంతం చేసుకుంటే తమకు శుభం కలుగుతుందని, భోగభాగ్యాలు దక్కుతాయని భక్తులు భావిస్తారు.దీంతో ఎంతైనా వెచ్చించి వేలంలో దక్కించుకోవడానికి సిద్ధపడుతారు.హైదరాబాద్ జిల్లా కేంద్రంలోని బాగ్ లింగంపల్లి లంబాడీ తండాలో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం నిమజ్జనోత్సవం సందర్భంగా లడ్డును వేలం పాటను నిర్వహించారు. నవరాత్రులు పూజలు అందుకున్న లంబాడీ తండా విఘ్నేశ్వరుడికి శనివారం రాత్రి 9 గంటలకు చివరి పూజ నిర్వహించిన అనంతరం వేలం పాటను

మొదలు పెట్టారు.ఈ వేలం పాటలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు. హోరా హోరీగా సాగిన వేలం పాటలో వడిత్య అంజలి-కళ్యాణ్ నాయక్ దంపతుల కుమారులు వడిత్య మధు కపిల్ %ం% సిద్ధు కపిల్ దాదాపు ఒక లక్ష రూపాయల వరకు వేలం పాడి స్వామి గణేష్ మహారాజ్ లడ్డూను సొంతం చేసుకున్నారు. అనంతరం మేళా తాళల మధ్య నృత్యాలతో గణేష్ మహారాజ్ విగ్రహాన్ని ను నిమజ్జనం చెయ్యడానికి కదిపారు.ఈ సందర్భంగా గణేష్ లడ్డు గ్రహీతలు మాట్లాడుతూ,వేలంలో లడ్డూ సొంతం చేసుకున్నందుకు తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. దీనంతటికి కారణం తమ తల్లిదండ్రులు ప్రేమాభిమానాలు అని వారు తమను అన్ని విషయాల్లో ప్రోత్సహిస్తున్న తీరు పట్ల కృతజ్ఞతలు తెలిపారు.దైవసేవతో పాటు సమాజ సేవ చాలా అవసరం అని నిత్యం బోధిస్తుంటారన్నారు.పాఠశాల విద్యను అభ్యసిస్తున్న తమ కుమారులు హిందుమతం పట్ల చూపిస్తున్న ఆసక్తి కి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.స్థానికులు కూడా ఆనందం వ్యక్తం చేశారు.

కొత్తూరు మున్సిపాలిటీలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

కొత్తూరు తండాలోని సర్వోని కుంట చెరువు పరిశీలన

తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ నుండి చేగూరు రోడ్డుకు అనుసంధాన రహదారి నిర్మాణంపై స్థల పరిశీలన

ఇందిరమ్మ గృహాల పరిశీలన. లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే. ఆనందం వ్యక్తం చేసిన మహిళలు.

ప్రజావినికిడి,(షాద్ నగర్):షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మున్సిపాలిటీ కొత్తూరు తండాలోని సైట్రిస్ సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన సాయి రెడ్డి చెరువును,అలాగే నాలుగో వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు.అలాగే స్టేషన్ తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ నుండి చేగూరు రోడ్డుకు అనుసంధాన రహదారి నిర్మాణంపై స్థల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ శంకర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ ఇందురి శ్రీనివాస్,ఎస్సీ సెల్ షాద్ నగర్ అధ్యక్షుడు సురేందర్,పాశం కృష్ణ,మహేష్ గౌడ్, చిలకమర్రి నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సీఐ)

ప్రజలతో మాట్లాడే పద్ధతి మార్చుకోవాలి..

మీరు బాస్ కాదు..పబ్లిక్ సర్వెంట్ అన్న విషయం మరవద్దు..

గో రక్షక్ యువసత్తా లక్ష్మణ్ ను అవమానించడం బాధాకరం..

హిందూ మనోభావాలను కించ పరిచిన సీఐ వెంటనే క్షమాపణలు చెప్పాలి..

బీజేపీ నేతల డిమాండ్

%ప్రజావినికిడి,(నందిగామ):మండల పరిధిలో అక్రమంగా తరలుతున్న గోవులను పట్టుకున్నారని తెలిసి యువసత్తా లక్ష్మణ్ తదితర గో రక్షక విభాగానికి చెందిన కార్యకర్తలు నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ దగ్గరికి వెళ్లి సమాచారం అడగ్గా వారికి ఇష్టం వచ్చినట్లు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అందరిముందు అవమాన పరిచాడు అందులో ఉన్నది ఏమన్నా డబ్బులా,బంగారమా,పశువులే కదా అంటూ హిందూ సమాజం దైవంగా భావించే గోమాత లను తక్కువ చేసి మాట్లాడటమే కాకుండా యువసత్తా లక్ష్మణ్ ని నీకు తలకాయ గిన తిరుగుతుందా మళ్లీ మళ్లీ వస్తావ్ నీకేం సంబంధం మీ గుద్దల దమ్ము ఉంటే టోల్ గేట్ కాడ వాహనాలు అడ్డగించిన వారిని పట్టుకురా పట్టుకొచ్చి మాట్లాడు లక్ష్మణ్ ఇంకో సారి ఏ సమస్య మీద ఏ విషయం మీద నా ముందుకు రావద్దు నన్ను కలవద్దు ఏ ఎ లెవెల్ కొడుకు ఒచ్చిన ఎవరు ఒచ్చిన ప్రతి హౌల కొడు సమాధానం అడిగితే ఇయ్యటానికి నేను లేను నేను చేసేది నేను చేస్తా అడగటానికి మీరెవ్వరు నోటికి ఒచ్చిన నానా దుర్భాషలు ఆడుతూ ఎదుటి వ్యక్తిని గౌరవించకుండా ఇష్టారీతిన మాట్లాడటం జరిగింది అక్కడ ఉన్న బీజేపీ నాయకులు ఇది కరెక్ట్ కాదు సారు మీరు ఇలా మాట్లాడటం అని అడగగా మీరు మొగోళ్ళు అయితే మీకు గుద్దల దమ్ముంటే వాహనాలు పట్టించి సమాచారం ఇచ్చినోడిని పట్టుకురండి అప్పుడు మాట్లాడండి ఏం పీకానికి వొచ్చిండ్రు లేచి బయటకు వెళ్లండి అని అవమానకరంగా మాట్లాడడం జరిగింది గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవటం పక్కన పెట్టి పోలీసులకు సమాచారం ఇచ్చిన వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని బెదిరిస్తూ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నాడు నందిగామ సీఐ ఇప్పటికైనా తన తప్పు తాను తెలుసుకుని వెంటనే హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి లేని యెడల పెద్ద ఎత్తున రేపు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తాం అని హెచ్చరిస్తున్నాం.

పెద్దతూప్ర లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు..

మహిళకు ఐలమ్మ చూపిన ధైర్యమే సమాజంలో సమానత్వానికి పునాది..

మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్..

ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 10. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం శంషాబాద్ మండల పరిధిలోని పెద్దతూప్ర గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, రజక సంఘం సభ్యులు హాజరై..చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ, భూమికోసం, భుక్తికోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం ప్రతి మహిళకు ఐలమ్మ చూపిన ధైర్యమే ఈరోజు మన సమాజంలో సమానత్వానికి పునాది అని పేర్కొన్నారు.ఐలమ్మ పోరాటం వల్లే బలహీన వర్గాలు తమ హక్కుల కోసం ఎదిరించే ధైర్యం సంపాదించాయి. ఆమె నిజమైన తెలంగాణ కూతురు అని అన్నారు.ఇలాంటి వర్ధంతి కార్యక్రమాలు యువతలో చైతన్యం నింపుతాయి. ఐలమ్మ ఆత్మవిశ్వాసం తరతరాలకు మార్గదర్శి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బి.లక్ష్మయ్య,సీనియర్ నాయకుడు డి. నరసింహ,డి.రాజు,డి. అంజయ్య,డి గౌతమ్, డి నరేష్,డి శేఖర్,డి కుమార్,ఎన్ చెన్నకేశవ,ఎన్ మహేష్,ఎం.రాములు, ఎండి ఆజం,బి. ఆంజనేయులు,డి. నారాయణ,సిద్ధార్థ్,డి. మహిపాల్,డి. విష్ణుచైతన్య,డి. సాయిబాబా,జీ వంశీ, డి రమేష్,డి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళి

ప్రజావినికిడి,(షాద్ నగర్):ఫరూక్ నగర్ మండల శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ జయంతి సందర్భంగా షాద్ నగర్ ఎంపీడీవో ఆఫీస్ ముందర చాకలి ఐలమ్మ విగ్రహానికి పూవుల మాల వేసి నివాళులు అర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు పి.వెంకట్ రాంరెడ్డి,షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు ఏ.శ్రీనివాస్ రెడ్డి,జి.సుధాకర్,మేకల వెంకటేష్,రవికుమార్ గౌడ్,రాహుపు,సునీల్ రెడ్డి,శేఖర్ గౌడ్,మల్లేష్ విఠల్, శ్రీనివాస్,రాఘవేందర్, తదితరులు పాల్గొనారు.

శంషాబాద్ విమానాశ్రయంలో 14 కోట్ల గంజాయి పట్టివేత...

ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 10. శంషాబాద్ విమానాశ్రయం భద్రత అధికారులు బుధవారం రూ.14కోట్ల విలువైన గంజాయిని పట్టుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి నుంచి 13.9 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ రిజ్వీ గా భద్రత అధికారులు గుర్తించారు.అతడిని అదుపులోకి తీసుకున్నారు. గంజాయి విలువ రూ.14 కోట్లు ఉంటుందని అంచనా వేశారు.తెలంగాణ ప్రభుత్వం ఈగల్ టీమ్ను ఏర్పాటు చేసి డ్రగ్స్,గంజాయి రవాణా కట్టడికి ప్రయత్నిస్తున్నప్పటికి రాష్ట్రంలో తరచు గంజాయి,డ్రగ్స్ దందాలు వెలుగుచూస్తున్న తీరు

సమస్య తీవ్రతను చాటుతుందంటున్నారు. నిపుణులు..ఇటీవల ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు హైదరాబాద్ లో రూ.12వేల కోట్ల డ్రగ్స్ పట్టుకోవడం చూస్తే రాష్ట్రంలో మరింత భద్రత పెంచే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.డ్రగ్స్ పై మరింత దృష్టి పెట్టి మరింత కఠినంగా భద్రత ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

చాకలి ఐలమ్మచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎండి పైమీద..

ప్రజావినికిడి,(నాగోల్):భారత జాతీయ మహిళా సమైక్య ఆధ్వర్యంలో సాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా నాగోల్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన రంగారెడ్డి జిల్లా మహిళా సమైక్య ప్రధాన కార్యదర్శి ఎండి పై మీద తో పాటు మహిళా సమైక్య నాయకులు పాల్గొనడం జరిగింది వారు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ధైర్యంగా మహిళలు ముందుకెళ్లాలని తన పొలంతో పాటు ఇతరుల భూమి కబ్జా చేస్తున్న భూస్వాములు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి సాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్క మహిళా సాకలి ఐలమ్మ లాగా ధైర్యంగా సమాజంలో రాజకీయంలో ముందుండాలని వారు పిలుపు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో, సీనియర్ నాయకురాలు షహాదాబేగం ధనమ్మ లక్ష్మీ కల్పి ప్రమీల అంజమ్మ మనమ్మ తతదితరులు పాల్గొన్నారు.

బడుగు వర్గాల బలమైన శక్తి చాకలి ఐలమ్మ..

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. - ఘనంగా ఐలమ్మకు వర్ధంతి నివాళి..

పాల్గొన్న కాంగ్రెస్ నేతలు,ప్రజా సంఘాలు,కుల సంఘాల నాయకులు..

ప్రజావినికిడి,(షాద్ నగర్):బడుగు వర్గాల బలమైన శక్తిగా,పోరాట యోధురాలిగా చాకలి ఐలమ్మ చరిత్ర చిరస్మరణీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు గల చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆమె వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సాహసం, సేవా తత్వం, మానవీయతకు ఐలమ్మ తమ సాహసాల ద్వారా ఉదాహరణగా నిలిచారని ప్రశంసించారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన ప్రజలకు సామాజిక న్యాయం దొరకడం లేదని, చాకలి ఐలమ్మ లాంటి నిస్వార్థ నాయకులను ఆదర్శంగా తీసుకొని సామాజిక న్యాయం వైపు ప్రభుత్వాలు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చాకలి ఐలమ్మను తమ ప్రచార కోసం వాడుకుంది తప్ప ఆమె ఆదర్శాలను అనుసరించలేదని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం ఆమె మార్గంలో ఆదర్శవంతంగా ముందుకు నడిచేందుకు అంకితభావంతో

ప్రయత్నిస్తుందన్నారు. మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరును పెట్టడమే ఇందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు.రూ.550 కోట్లతో ఆ విశ్వవిద్యాలయాన్ని అత్యాధునికంగా తయారు చేస్తున్నారని తెలిపారు.చాకలి ఐలమ్మ అంటే కేవలం రజక కుటుంబానికి చెందిన మహిళ కాదని,భారతావని ఆణిముత్యమని,అన్ని కులాలకు,మతాలకు దైవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులను ఆయన అభినందించారు.రజక సంఘం చైర్మన్ రామ్ చందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య,అగ్గనూరు బస్వం,ఆగిర్యాల కృష్ణారెడ్డి,గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి.రఘు నాయక్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్,కాంగ్రెస్ ఓబీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు జూకారం చంద్రశేఖర్,చలివేంద్రం పల్లి రాజు, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జంగారి రవి, మధురాపూర్ శ్రీనివాస్,ఆవుల శివ, పెంటయ్య,బోయ రామచంద్రయ్య,గడ్డం శ్రీనివాస్, బాలగంగాధర్,సింగారం సుదర్శన్, మహేందర్, సత్యనారాయణ, అంబటి రాజు, రాజు,రజక సంఘం నేతలు లింగారెడ్డిగూడెం అశోక్, శేఖర్,పెంటయ్య, తీగాపూర్ ఆంజనేయులు, చించోడు అనంతం,శేఖర్,నర్సింలు,జేపీసీ నేతలు జనార్ధన్,కరుణాకర్, రవీంద్రనాథ్,రాము, నర్సింలు,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ షాద్ నగర్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన..

పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి. నగర కార్యదర్శి పాత్లవత్ నవీన్ నాయక్..

షాద్ నగర్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా ఏబీవీపీ షాద్ నగర్.. -విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి..నగర కార్యదర్శి నవీన్ నాయక్..

కాంగ్రెస్ ప్రభుత్వ కాలమా విద్యార్థులకు భారమా ఎబివిపి షాద్ నగర్..

ప్రజావినికిడి,(షాద్ నగర్): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ముఖ్య కూడలిలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెండింగ్లో ఉన్న 8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని చెప్పి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా శంషాబాద్ విభాగ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 8500 కోట్ల ఫీజురియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేస్తామని గొప్పలు చెప్పి గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడుస్తున్నా కనీసం రాష్ట్రం లో విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రి నియమించకుండా విద్యాశాఖను స్వయంగా నేనే చూస్తున్నాను అని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి నీకు ఎస్సీ,ఎస్టీ,బీసీ మధ్యతరగతి విద్యార్థులు కనబడడం లేదా,గత 5సంవత్స రాలుగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో వేలాది మంది పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక కళాశాలలో ఫీజులు కట్టలేక అనేకమంది పేద మధ్య తరగతి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నటువంటి దుస్థితి,చదువు పూర్తి అయినటువంటి విద్యార్థులు రియంబర్స్మెంట్ రాక ఫీజులు కట్టలేక కనీసం చదివిన సర్టిఫికెట్లు తీసుకోకుండా విద్యార్థులు అరాకోరా పనులు చేసుకుంటున్న దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొన్నది మరోపక్క 21 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్, కేజీవీబీలు,గురుకులాలు,ప్రభుత్వ పాఠశాలలో నిత్యం ఫుడ్ పాయిజన్ ఘటనలతో ఇప్పటికే 106 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన దౌర్భాగ్యమైన పరిస్థితులు,విద్యార్థుల ప్రాణాలు పోతున్న లెక్కచేయని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వ సిఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని లేదా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేసి ప్రభుత్వ వైఫల్యం వల్ల సంక్షేమ హాస్టల్లో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేసి విద్యావ్యవస్థను పూర్తిగా పటిష్టంగా రూపుదిద్దాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎక్కడికక్కడ కాంగ్రెస్ మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ తెలగమల్ల చందు,హైదరాబాద్ మహానగర సంయుక్త కార్యదర్శి దార పవన్ కళ్యాణ్,నగర కార్యదర్శి నవీన్ నాయక్, నవీన్,కోమల్,వినయ్, సాయి,జశ్వంత్, రాంచరణ్,రమేష్,పాండు,భరత్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నైజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన మహా యోధురాలు చాకలి ఐలమ్మ..

షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్..

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి పర్యటన

రాజేంద్రనగర్ మున్సిపల్ నిధులతో నిర్మించిన నూతన రజక సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు..

ప్రజావినికిడి,(రాజేంద్రనగర్): నైజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన మహా యోధురాలు చాకలి ఐలమ్మ అని ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లు పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం రోజు రాజేంద్రనగర్ నియోజకవర్గం, హైదర్‌గూడలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. అనంతరం,రాజేంద్రనగర్ మున్సిపల్ నిధులతో నిర్మించిన నూతన రజక సంఘం భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,రజక సంఘం సభ్యులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేద్దాం..

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టీ నరసింహా..

ప్రజావినికిడి, (హిమాయత్ నగర్): నిరంకుశ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలనకు, భూస్వాముల దోపిడీకి వ్యతరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టీ నరసింహ కొనియాడారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట సేనాని చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఈ.టీ నరసింహ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.ఛాయాదేవి,జిల్లా కార్యదర్శి స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్,మామిడి చెట్ల వెంకటస్వామి తదితరులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 79వ వార్షికోత్సవాలు కటౌట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ.టీ నరసింహ మాట్లాడుతూ,నిజాం నిరంకుశ వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ రైతులు విరోచిత పోరాటం చేశారని,కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో భూస్వాముల అరాచకాలను ఎదిరించి భూమి కోసం పోరాడారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ నేతలు వక్రీకరించి,అబద్ధాలతో రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ మతవిద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. హిందువులు, ముస్లింలు కలసి సంఘటితంగా నియంతృత్వ నిజాం సర్కార్ కు వ్యతరేకంగా చేసిన పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమని, ఇది చరిత్రని,దీనిని వక్రీకరిస్తే బీజేపీ నేతలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన సిపిఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని వార్షికోత్సవాలను జయప్రదం చేయాలనీ ఈ.టీ.నరసింహ పిలుపునిచ్చారు. వి ఎస్ బోస్ మాట్లాడుతూ, చారిత్రాత్మక తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని తెలిపారు. నిరంకుశ రాచరికానికి వ్యతిరేకంగా తిరుగుబాటు ప్రకటించి,హైదరాబాద్ నడిబొడ్డున విరోచిత పోరాటం చేసిన మఖ్దూమ్ మొహియుద్దీన్,బద్దం యెల్లా రెడ్డి,రావి నారాయణ రెడ్డి కమ్యూనిస్టు నేతలేనని, ఎక్కడా మత ప్రమేయం లేదని, ఇది నిజాం నిరంకుశ పాలనా,భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన ప్రజా పోరాట చరిత్రని వి ఎస్ బోస్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు ఆరుట్ల రాజ్ కుమార్,బాలకృష్ణ బి.కిషన్,కళ్యాణ్, అనిల్,సుశాంత్, భాను,చింటూ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ తో రాజీ చేసుకోండి

చనగముల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భరత్ కుమార్ రెడ్డి

ప్రజావినికిడి,(పరిగి): నియోజకవర్గ పూడూరు మండలం ఈ నెల 13న పరిగి కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని పూడూరు మండలం చెంగోముల్ పోలీస్ స్టేషన్ ఎస్సై భారత్ కుమార్ రెడ్డి,తెలిపారు. క్షణికావేశంలో చేసిన తప్పులకు కోర్టుల చుట్టూ తిరిగే బదులు, ఇరువర్గాలు రాజీకి వస్తే ప్రయోజనం ఉంటుందని ఆయనఅన్నారు. న్యాయ వ్యవస్థ ఆధ్వర్యంలో కేసులను రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవచ్చని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై భరత్ కుమార్ రెడ్డి ప్రజలకు సూచించారు.

రీజినల్ రింగ్ రోడ్డు మార్కింగ్ మార్చాలి

ఫరూక్నగర్ అర్డి ఓ కు వినతి పత్రం అందజేసిన కొందుర్గు మండలంలోని తంగళ్లపల్లి,అగిరాల గ్రామస్తులు

ప్రజావినికిడి,(షాద్ నగర్): నియోజకవర్గంలోని తమ గ్రామంలోని వ్యవసాయ పొలాల మీదుగా నిర్మించతల పెట్టిన రీజినల్ రింగ్ రోడ్డు మార్కింగ్ ను మార్చాలని కోరుతూ అర్డి ఓకు కొందుర్గు మండల పరిధిలోని తంగళ్లపల్లి,అగిరాల గ్రామస్తులు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తమ గ్రామాల మీదుగా రీజినల్ రింగ్ రోడ్డు వేస్తామని ప్రకటించారని,కానీ నేడు వ్యవసాయ పొలాల మీదుగా రహదారి నిర్మాణం చేపట్టాలని సర్వే నంబర్లను ఎంపిక చేయడం సరికాదన్నారు. గ్రామంలో మొత్తం చిన్న సన్నకారు రైతులే ఉన్నారని,100మంది రైతులు రోడ్డున పడే అవకాశం ఉంది. కాబట్టి రైతులకు అన్యాయం జరగకుండా చేయాలి. 200ఎకరాల భూమి రీజినల్ రింగ్ రోడ్ ద్వారా రైతులు కోల్పోతున్నారు. అలాంటప్పుడు తమ గ్రామం మీదుగా రహదారిని ఎలా వేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే మార్పు చేయాలని కోరారు. తమ సమస్యలను వెంటనే ఉన్నత అధికారులు దృష్టికి తీసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ చిన్న రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జి. మైపాల్ రెడ్డి,జి. మల్లారెడ్డి,పి.రవీందర్ రెడ్డి,మల్లేష్,శ్రీశైలం,లక్ష్మయ్య, హన్మంతు,ఆంజనేయులు గౌడ్,జంగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

టిడబ్ల్యూ జేఎఫ్ సంఘం ఎల్బీనగర్ నియోజకవర్గంలో నూతన కమిటీ ఎన్నిక..



టి డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా పొట్లపల్లి అశోక్ గౌడ్.

రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడిగా సానేం శ్రీనివాస్ గౌడ్

ఎల్బీనగర్ అసెంబ్లీ కమిటీ కోశాధికారిగా పర్వతాలు

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):సెప్టెంబర్ 10, తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నూతన కమిటీ ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ఎన్నికలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సైదులు,మహాసభ చైర్మన్ సురేష్ పాల్గొని యూనియన్ వ్యవస్థ, స్థాపన ల గురించి వివరించి ఎన్నిక ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం తో ఎల్బీనగర్ జర్నలిస్ట్ ల ను అభినందించారు. అసెంబ్లీ కమిటీ అధ్యక్షుని గా శ్రీరాములు,ప్రధాన కార్యదర్శి గా భగవంతరావు, కోశాధికారి గా పర్వతాలు నంబి,సలహా దారుగా కిరణ్,జిల్లా కమిటీ కీ సానేం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా పొట్లపల్లి అశోక్ గౌడ్ ను ఎన్నుకున్నారు. తమ ఏకగ్రీవ ఎన్నిక కు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.

భూమి,భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ధైర్యంగా పోరాడి తెలంగాణ భూములూ,మహిళా శక్తికీ గర్వకారణమైన ధీరవనిత చాకలి ఐలమ్మ..

టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త..

ప్రజావినికిడి,(నాగోల్): భూమి,భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ధైర్యంగా పోరాడి తెలంగాణ భూములూ, మహిళా శక్తికీ గర్వకారణమైన ధీరవనిత చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా నాగోల్ లోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆమె పోరాటం జీవితానికి,మహిళా సాధికారానికి మార్గదర్శి అని ఆమె చూపిన మార్గంలో నడవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు చుకయ్య,రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):సెప్టెంబర్ 10,తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలను ఎల్బీనగర్ లోని చింతల కుంట చెక్ పోస్ట్ నందు చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డా సత్యనారాయణ ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,చాకలి ఐలమ్మ ఆశయాలను అందరూ ముందుకు తీసుకుపోవాలని అన్నారు.ట్యాంక్ బండ్ పైన విగ్రహాన్ని నెలకొల్పాలన్నారు. భూమికోసం భుక్తి కొరకు పోరాటం చేసిన పోరాట యోధులు చాకలి ఐలమ్మ అని అన్నారు.అమర వీరులు చేసిన పోరాటాలను,త్యాగాలను నేటి తరానికి తెలియ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ప్రారంభం చాకలి ఐలమ్మ స్ఫూర్తి అని తెలిపారు.

చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):సెప్టెంబర్ 10, తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలను ఎల్బీనగర్ లోని చింతల కుంట చెక్ పోస్ట్ నందు చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి భోగరాజు యాదగిరి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆశయాలను అందరూ ముందుకు తీసుకుపోవాలని అన్నారు.ట్యాంక్ బండ్ పైన విగ్రహాన్ని నెలకొల్పాలన్నారు. భూమికోసం భుక్తి కొరకు పోరాటం చేసిన పోరాట యోధులు చాకలి ఐలమ్మ అని అన్నారు.అమర వీరులు చేసిన పోరాటాలను,త్యాగాలను నేటి తరానికి తెలియ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ప్రారంభం చాకలి ఐలమ్మ స్ఫూర్తి అని తెలిపారు.

అత్యవసర వైద్యం కోసం 2.5 లక్షల ఎల్ ఓ సి అందచేత.. లబ్ధి దారునికి అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

ప్రజావినికిడి,(షాద్ నగర్):షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం మామిడిపల్లి గ్రామానికి మహమ్మద్ గౌస్ పాషా కిడ్నీల వ్యాధితో బాధపడుతూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆర్థిక సహాయం కోరగా,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆప్లై చేయగా,వారి సిఫారసు ద్వారా వారికి మెరుగైన చికిత్స కోసం నిమ్మిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన రూ. 2,50,000/-విలువ గల ఎల్ఓసి(%రూ%ని లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లికట్ట కాంటెస్టెడ్ ఎంపిటిసి శేరి శ్రీనివాస్ రెడ్డి,మామిడిపల్లి మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ,బీఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్,భషీర్,సుధీర్,నర్సింహ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మెట్రో వాటర్ వర్క్స్ ఎం.డి.అశోక్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..

పలు సమస్యలపై సమీక్ష సమావేశం..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):బుధవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మెట్రో వాటర్ వర్క్స్ ఎం.డి.అశోక్ రెడ్డి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.దానిలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్,మన్సూరాబాద్,హయత్ నగర్ డివిజన్ల ప్రధానంగా ఎదుర్కొంటున్న ట్రంక్ లైన్స్ సమస్యల గురించి పలు కాలనీ సంక్షేమ సంఘ సభ్యులచే పలు సమస్యలను ప్రస్తావించారు.ముఖ్యంగాసాగర్ కాంప్లెక్స్ మీద నుంచి వచ్చే డ్రైన్ నీరు గుర్రంగూడ ఫారెస్ట్ అడవిద్వారా హరిహరపురం కాలనీలోకి రావడం జరుగుతున్న నేపథ్యంలో ఫారెస్ట్ నందు రెండు చెరువుల కూపంగా కావడం జరిగిన నేపథ్యంలో ఫారెస్ట్ మురికినీరు చేరి తీవ్ర దోమలు రావడం జరుగుతుంది అని అన్నారు.అట్టి ఫారెస్ట్ మురికికూపంగా మారుతుండడంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారు ఫారెస్ట్ను నాశనం చేస్తున్నారు అని అట్టి పనులు ఆపడం జరిగింది అని అన్నారు.కావున యుద్ధప్రాతిపదికన సాగర్ కాంప్లెక్స్ కల్వర్టు నుంచి అలాగే హరిహరపురం కాలనీ దగ్గర ఉన్న డ్రైనేజీ ఛాంబర్ వద్ద కలపడానికి షార్ట్ టెండర్ ఏర్పాటు చేసి తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు.వారు వెంటనే స్పందించి దాదాపు 17 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.అందుకు కాలనీ అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.అలాగే మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని స్వాతి రెసిడెన్సీ వద్ద దాదాపు మూడు నెలల క్రితం ఆగిపోయిన ట్రంక్ లైన్స్ పనులు వెంటనే ప్రారంభం చేయాలని కోరారు.వెంటనే స్పందించిన కమిషనర్ రెండు,మూడు రోజుల్లో అట్టి కాంట్రాక్టర్ పనులు ప్రారంభం చేయకపోతే బ్లాక్ లిస్టులో పెట్టి షార్ట్ టెండర్ వేయించి 15 రోజుల్లో పనులు ప్రారంభం చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే హయత్ నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీప్రియ కాలనీ,దుర్గ నగర్ ,వెంకటేశ్వరకాలనీ, పీ%ఓ%టీ.కాలనీ,రాజేశ్వరి కాలనీ,మైత్రి విల్లాస్ తదితర కాలనీలకు ట్రంక్ లైన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే నియోజకవర్గ పరిధిలోని కొన్ని కాలనీలు అలాగే శివారు ప్రాంతాల్లో ఇంకా పెరిగి మంచినీరు సరిపోవడం లేదని కావున మంచినీరు తక్కువగా వస్తున్న ప్రాంతాల్లో మంచినీటి సదుపాయాలు కల్పించాలని కోరారు.దీనిపై మెట్రో వాటర్ వర్క్స్ ఎం.డి.అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించి,అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి ఎం.డి.కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,మన్సూరాబాద్ డివిజన్ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ భారస పార్టీ ఉపాధ్యక్షులు హరిహరపురం కాలనీ జనరల్ సెక్రటరీ సందడి సందీప్ రెడ్డి,సాగర్ కాంప్లెక్స్ ఫేస్.1 అధ్యక్షులు కృష్ణారెడ్డి,సాగర్ కాంప్లెక్స్ ఫేస్.2 అధ్యక్షులు మహేందర్ రెడ్డి,సిరిపురం కాలనీ అధ్యక్షులు ముత్యంరావు,వినూత్న కాలనీ అధ్యక్షుడు నరేన్ రెడ్డి,గాంధీ నగర్ సౌత్ అధ్యక్షులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వీరనారి పోరాట రణభేరి చాకలి ఐలమ్మ.

నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరిస్తూ రజాకార్ మూకలపై రణం చేసిన వీరవనిత, చాకలి ఐలమ్మ, రాగళ్ల ఉపేందర్ మాదిగ.

ప్రజావినికిడి,(షాద్ నగర్):తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలిగా, చైతన్యానికి ప్రతీకగా నిలిచారు చాకలి ఐలమ్మ..దొరల గుండెల్లో సింహ స్వప్నమై సమరం సాగించారు.పట్టుచీరలు,బంగారు నగలు,కీరిటాలు పెట్టుకున్న దొరసాని రూపంలో ఉన్న తల్లి ఎప్పటికీ తెలంగాణకు తల్లి కాదు, దొరలను గడీల నుంచి ఉరికించిన చాకలి ఐలమ్మే 'తెలంగాణకు తల్లి'.రజకులు రాయితీల కోసమో, సబ్సిడీల కోసం పరితపించడం కాదు రాజ్యాధికారంలో భాగస్వామ్యమైనప్పుడే చాకలి ఐలమ్మకు ఘనమైన నివాళి.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ." భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భాగమై,దొరల గుండెల్లో సింహస్వప్నమై,నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరిస్తూ రజాకర్ల మూకలపై రణం చేస్తూ దొరలను గడీల నుంచి ఉరికించిన వీరవనిత,తెలంగాణ పౌరుషాన్ని, త్యాగాన్ని,పోరాటాన్ని భావి తరాలకు అందించి పోరాట యోధురాలు,వీరనారి,పోరాట రణభేరి చాకలి ఐలమ్మ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ కొనియాడారు. షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో బ్లాక్ ఆఫీస్ ప్రక్కన గల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద వారి 40వ వర్థంతి సందర్భంగా స్మరిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వర్థంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వర్థంతి కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ, అణిచివేతల స్వభావం కల్గిన నిజాం నిరంకుశ రజాకార్ల మూకలపై అణగారిన వర్గాల మహిళగా ఆమె చేసిన యుద్ధం,దున్నే వాడిదే భూమి,పండించిన పంటపై హక్కు మాదే నంటూ నడిపిన పోరాటం,చూపిన ధైర్యసాహసాలు,ఉద్యమించిన తీరును, ప్రదర్శించిన ధీరత్వము అంతా చారిత్రాత్మకమైనదని అన్నారు.తెలంగాణ ప్రజల్ని భ్రమల్లో నెడుతూ పట్టుచీరలు,బంగారు నగలు, కీరిటాలు పెట్టుకున్న దొరసాని రూపంలో ఉన్న తల్లి ఎప్పటికీ తెలంగాణకు తల్లి కాదు,దొరలను గడీల నుంచి ఉరికించిన చాకలి ఐలమ్మే "తెలంగాణకు తల్లి" అని అన్నారు.ఆమె నడిపిన పోరాటమే తెలంగాణ స్వరాష్ట్ర కాంక్షలు ఆయుష్షు పోసిందని అన్నారు.చరిత్ర విస్మరణకు గురవుతున్న చాకలి ఐలమ్మ గారి భౌతిక రూపాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అని,ఆమె పోరాట రూపాన్ని నెలకొల్పి ఆమె చరిత్రను చాటినమని అన్నారు.2001 లోనే 'తల్లి తెలంగాణ' పుస్తకాన్ని రచించి చాకలి ఐలమ్మే తెలంగాణకు తల్లి అని ప్రకటించామని గుర్తు చేశారు.చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని వారిని రజకులే కాదు తెలంగాణలో పుట్టిన సబ్బండ వర్గాలు ఆమెను స్మరించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.మట్టి మనుషుల ప్రతిరూపానికి, తెలంగాణ చైతన్యానికి, పోరాటానికి,మహిళల ధీరత్వానికి తను సింబల్ అని కొనియాడారు.రజకులు రాయితీల కోసమో,సబ్సిడీల కోసం పరితపించడం కాదు రాజ్యాధికారంలో భాగస్వామ్యమైనప్పుడే చాకలి ఐలమ్మకు ఘనమైన నివాళి అర్పించిన వాళ్ళం అవుతామని,అదేశగా మన వర్గాలను చైతన్యం చేస్తూ సమగ్ర అభివృద్ధికి ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు.ఎమ్మార్పీఎస్ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని రజకులు హక్కుల కోసం, రిజర్వేషన్ల కల్పన కోసం ముందుకు నడివాలని,ప్రస్తుతం సామాజిక న్యాయం జరగాలంటే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో పీడిత వర్గాల విముక్తి కోసం ముందుకు నడవాలని, పేదరికము, అణిచివేతలు,దోపిడీ, పీడన,అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలని అన్నారు.ఐలమ్మ ఆశయాలను సాధిస్తామని ఎమ్మార్పీఎస్ శ్రేణులు కృష్ణ మాదిగ నాయకత్వంలో భావి తరాలకు ఆ తల్లి చరిత్రను అందించేలా శ్రమిస్తామని తెలిపారు. ఈ నివాళి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు బొబ్బిలి పాండు మాదిగ,కట్లెపల్లి బాలరాజు మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు సురేష్ మాదిగ, చింతకాయల వెంకటేష్ మాదిగ, రాఘవేందర్ మాదిగ, చెదురువల్లి లింగం మాదిగ,నంగం శ్రీనివాస్ మాదిగ,సత్యం మాదిగ,యాదగిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

బీసీలంతా ఏకతాటిపైకి రావాలి

: అయితగోని రాఘవేంద్ర గౌడ్..

పోరాటాల ద్వారానే బీసీలకు రాజ్యాధికారం..ఎంపీ ఆర్.కృష్ణయ్య..

దేశవ్యాప్తంగా బీసీల ఉద్యమం..

బీసీయూఎఫ్ జాతీయ అధ్యక్షు పాలూరి రామకృష్ణయ్య..

బీసీలంతా సంఘటితం కావాలి..

పల్లె రవికుమార్..

ఎల్బీనగర్ లో ఘనంగా బీసీ ఆత్మీయ సమ్మేళనం..

అధిక సంఖ్యలో తరలివచ్చిన బీసీలు, మహిళలు..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్): బీసీలంతా ఏకతాటిపైకి వస్తే రాజ్యాధికారం సిద్ధించడం ఖాయమని బీసీ యునైటెడ్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అయితగోని రాఘవేంద్ర గౌడ్ అన్నారు. బీసీ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎంఐ రెడ్డి గార్డెన్స్ లో బీసీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పాలూరి రామకృష్ణయ్య, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య,కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, ఓయూ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు రాజారాంయాదవ్, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ షబ్బీర్ అలీ,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర నాయకులు పుటం పురుషోత్తమరావు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అయితగోని రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ,దేశానికి స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు పాలకులు ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీలను మోసం చేస్తూనే వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.60 శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగుతున్నా, పాలకులు వారి ప్రయత్నాలకు కళ్లెం వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు రాజ్యాధికారం దిశగా బీసీ యునైటెడ్ ఫ్రంట్ అడుగులు వేస్తుందని,త్వరలోనే రాజ్యాధికారం సాధించుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

బీసీల కోసం ఎనలేని పోరాటం చేస్తున్న బీసీయూఎఫ్:ఎంపీ ఆర్.కృష్ణయ్య

బీసీలకు జరుగుతున్న అన్యాయాల్లై గతకొన్ని సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న బీసీ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పాలూరి రామకృష్ణయ్య సేవలు ఎనలేనివని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య కొనియాడారు. రాజ్యాధికారం సాధించాలంటే బీసీలంతా ఏకతాటి పైకి వచ్చి పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.పాలూరి రామకృష్ణయ్యకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో అత్యంత సన్నిహితం ఉందని, గతంలో బీసీలకు రావాల్సిన వాటాలపై ఆయన జాతీయ స్థాయిలో పోరాటం చేశారని గుర్తు చేశారు. బీసీ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన అయితగోని రాఘవేంద్ర గౌడ్ యువకుడని, ఆయనకు పోరాటం చేసే ఓపిక, సత్తా ఉందని ప్రశంసించారు. వీరి ఆధ్వర్యంలో బీసీలకు రావాల్సిన వాటా సాధించుకోవడంతో పాటు రాజ్యాధికారం సాధించే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు.బీసీలకు రాజ్యాధికారం కోసం జరిగే పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు.

బీసీయూఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో పోరాటాలు..పాలూరి రామకృష్ణయ్య

బీసీ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఇప్పటికే అనేక పోరాటాలు చేయడం జరిగిందని బీసీ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పాలూరి రామకృష్ణయ్య అన్నారు.బీసీ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రాఘవేందర్ గౌడ్ కు అప్పజెప్పడం జరిగిందని,ఆయన యువకుడు, సమాజం పట్ల మంచి స్పృహ కలిగిన వ్యక్తి అని ప్రశంసించారు. బీసీలకు రాజ్యాధికారం వచ్చేవరకు తమ పోరాటాలు ఆగవని అన్నారు.

వీరనారి ఐలమ్మకు ఘన నివాళులు

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలో ఉన్న ఆమె విగ్రహానికి బీసీ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పాలూరి రామకృష్ణయ్య,రాష్ట్ర అధ్యక్షులు అయితగోని రాఘవేంద్ర గౌడ్ బీసీ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎల్బీనగర్ రింగ్రోడ్ నుండి సహారా రోడ్ లో ఉన్న ఎన్ని రెడ్డి గార్డెన్స్ సభా ప్రాంగణం వరకు కార్లు బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీసీ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ కోశాధికారి పాలూరి లక్ష్మీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు కె.యాదవ్,కోశాధికారి డాక్టర్ కాసోజు విద్యారాణి,రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పెర్తి కుమార్ గార్కే, తెలంగాణ వనరుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోర శ్యాంసుందర్ గౌడ్,బీసీ సంఘాల నాయకులు బొంగు వెంకటేష్ గౌడ్, వేముల కొండల గౌడ్ బైరు శేఖర్ గౌడ్,బడేటి సత్యనారాయణ, అంజయ్య గౌడ్, చంద్రపాల్,వెంకటేష్ గౌడ్,అధిక సంఖ్యలో మహిళలు,బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం

సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు
ప్రజల జీవన ప్రమాణం పెరగాలన్నదే తమ లక్ష్యం
జగన్ కుటిల రాజకీయాలను సహించేది లేదు
రప్పా..రప్పా అంటూ రాజకీయంచేస్తు ఊరుకోం
రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం
కూటమి ప్రభుత్వంతో ఏపికి మహర్దశ
అనంత సభలో సిఎంచంద్రబాబు నాయుడు
ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు
గ్రామీణ రోడ్లకు కూటమి ప్రభుత్వం పెద్దపీట
గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు చెక్ పెట్టాం
అనంత సభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అనంతపురం **సెప్టెంబర్ 10 ప్రజావినికిడి** :సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు.. ప్రజల జీవన ప్రమాణం పెరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దసరా రోజున వాహన మిత్ర పథకం ప్రారంభించి.. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రూ.15వేలు చొప్పున ఇస్తామని చంద్రబాబు తెలిపారు.'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' పేరిట కూటమి పార్టీల ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు.

సూపర్ 6 హామీలు నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం. జవాబుదారీతనం, బాధ్యత కలిగిన ప్రభుత్వం మాది. ఎన్ని కష్టాలు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కూటమికి 95శాతానికి పైగా స్ట్రయిక్ రేట్ ఇచ్చి చరిత్ర తిరగరాశారు. తెలుగు తమ్ముళ్ల స్పీడు.. జనసేన

జోరు.. కమలదళం ఉత్సాహానికి ఎదురుందా? నిర్వీర్యమైన వ్యవస్థను సరిదిద్ది పాలనను గాడిలో పెడుతున్నాం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు 5 కోట్ల మంది ఉచితంగా బస్సులో ప్రయాణించారు. ఉచిత బస్సు పథకం జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ఎంతమంది పిల్లలుంటే అంత మందికి రూ.15వేలు ఇచ్చాం. తల్లికి వందనం అమలు చేసి తల్లుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం అని గుర్తు చేశారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా కోట్ల మంది లబ్ధి పొందారు. రైతన్నకు అండగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ తెచ్చాం. 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేశాం. దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ప్రతి ఇంట్లో వెలుగులు నింపాం కాబట్టే దీపం పథకం సూపర్ హిట్ అయింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీ-చర్ ఉద్యోగాలు భర్తీ చేశాం అని చంద్రబాబు తెలిపారు. ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైకాపా చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఉనికి కోల్పోతోంది. పార్టీ ఆఫీసులు మూసుకొని.. సోషల్ మీడియా ఆఫీసులు తెరిచారు. ఎన్నికల సమయంలో సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వ్యక్తి.. ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేది నేను కాదు.. ప్రజలు. అసెంబ్లీకి రాని వ్యక్తులు రాజకీయాలకు అర్హులా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండా.. రప్పా రప్పా అంటూ రంకెలేస్తున్నారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?.. ఇక్కడ ఉన్నది సీబీఎన్. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన 10 నిమిషాల్లో పోలీసులు వస్తారని హెచ్చరించారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో వైకాపా బెండు తీశారు. సీమలో 52 సీట్లకు.. 45 సీట్లు- కూటమి ప్రభుత్వమే గెలిచింది. హింసారాజకీయాలు చేస్తే.. చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది. వైకాపా అధినేతది ధృతరాష్ట్ర కౌగిలి.. ఆయనను నమ్మితే నాశనమే. అనంతపురం అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేశాం. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు కుప్పానికి తీసుకెళ్లాం. ఐదేళ్లలో వైకాపా చేయలేని పనిని.. 100 రోజుల్లో పూర్తి చేశాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ. రాయలసీమలో శాశ్వతంగా కరవు నివారిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం నేను, పవన్ కల్యాణ్ అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నాం. మా సంకల్పానికి నరేంద్రమోదీ అండగా ఉన్నారని చంద్రబాబు తెలిపారు. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని అన్నారు. తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు కాలర్ ఎగరేసుకొని తిరిగేలా పాలన అందిస్తున్నాం. ఏపీకి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. మనం పాలకులం కాదు.. సేవకులం. అవినీతి మన దరి చేరనీయకూడదు. మూడు పార్టీల కార్యకర్తల్లో ఐకమత్యం ఉండాలి. రాష్ట్రంలో హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ- ఉండాలనేదే నా లక్ష్యం. అందరి క్షేమం కోసం పీ4 తీసుకొచ్చాం. నా చివరి శ్వాస ఉన్నంతవరకూ పేదల కోసమే పనిచేస్తా. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం సూపర్‌హిట్. ఏపీని అన్నింటా సూపర్‌హిట్ చేద్దాం.. దేశంలోనే నంబర్‌వన్ చేద్దాం. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టాక 3 పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలిసభ కావడంతో కార్యకర్తలు భారీగా తరలించ్చారు. జనసేన అధినేత, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సభకు హాజరయ్యారు.

ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు

ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్‌సిక్స్-సూపర్‌హిట్' బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పించాం. ఒకే రోజు రికార్డుస్థాయిలో గ్రామసభలు నిర్వహించాం. కోటి మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టాం. శాంతి భద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాంఅని తెలిపారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తున్నామని అన్నారు. అనుభవజ్ఞుడైన సిఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపి పురోగమిస్తోందని అన్నారు. ఆయన దార్శనికత రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళుతోందన్నారు. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు. శివతాండవాన్ని వినిపించిన నేల ఇది.. ఎందరో కవులు, కళాకారులు పుట్టిన నేల ఇది.. సీమకు ఎప్పుడూ కరువు కాలం, ఎండా కాలమే.. దీన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు.. రాయలసీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ కరవు సీజన్ అన్న ఆయన.. పార్టీలు వేరైనా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించాం అన్నారు.. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.. 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామని పేర్కొన్నారు. 1,005 కోట్ల రూపాయలతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం.. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు.. రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నాం.. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు దక్కేలా చేస్తున్నాం, ఎవరూ పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు చేశాం అన్నారు.. ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయని స్పష్టం చేశారు.. రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తాం.. ఏపీని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. అనంతపురంలోని ఇంద్రప్రస్థ మైదానంలో నిర్వహించనున్న ఈ సభకు హాజరయ్యేందుకు మూడు పార్టీల కార్యకర్తలు, నేతలు, ప్రజలు భారీగా తరలివచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో అక్కడికి చేరుకున్నారు. దీంతో అనంతపురంలో సందడి వాతావరణం నెలకొంది. సభా ప్రాంగణాన్ని తెదేపా, జనసేన, భాజపా జెండాలతో తీర్చిదిద్దారు. ఈ సభకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సమావేశంలో నేతలు వివరించారు. 'సూపర్ సిక్స్- సూపర్ హిట్' నినాదాలతో సభా ప్రాంగణాన్ని కార్యకర్తలు హోరెత్తించారు.

కాలనీలలో పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించాలని పారిశుద్ధ్య కార్మికులకు నూతన చెత్త సేకరణ రిక్షాలు పంపిణీ..

-స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి..

ప్రజావినికిడి (ఎల్బీనగర్):బుధవారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ శ్రీ సీతారామాంజనేయ స్వామి కళ్యాణ మండపంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పారిశుద్ధ్య సిబ్బందికి చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,డివిజన్ పరిధిలోని చిన్న చిన్న దారుల్లో చెత్త సేకరణను సులభతరం చేయడానికి మరియు పారిశుద్ధ్య కార్మికులకు చెత్త సేకరణలో సహాయపడటంతో పాటు,పరిశుభ్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ రిక్షాలు పంపిణీ చేయడం జరిగిందని ప్రజల ఆరోగ్యం,కాలనీల పరిశుభ్రత కోసం రోజూ కష్టపడుతున్న సిబ్బందికి ఇలాంటి సౌకర్యాలు అందించడం ద్వారా వారి పనితీరు మరింత మెరుగుపడుతుందని మరియు కాలనీలో ఎప్పటికప్పుడు చెత్తకుప్పలు తొలగించాలని, కాలనీవాసులు ఇబ్బందులు పడకుండా ప్రతిరోజు కాలనీలోని రోడ్లు శుభ్రపరచుకోవాలని పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో శానిటేషన్ డి ఈ నీలిమ,ఎస్ ఎస్ అజీమ్ ఉద్దీన్ జవాన్ యాదయ్య, పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి,డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్ పారిశుధ్య ఎస్ ఎఫ్ ఏ లు,తదితరులు ఉన్నారు.

నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసులకు అండ

తెలంగాణ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు

హైదరాబాద **సెప్టెంబర్ 10 ప్రజావినికిడి :**నేపాల్‌లో అల్లర్లు, రాజకీయ అస్థిరత నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం అక్కడి పౌరులకు అండగా నిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ పౌరులకు, వారి కుటుంబ సభ్యులకు సహాయం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతానికి, ఏ తెలంగాణ పౌరుడికి గానీ గాయాలు లేదా అదృశ్యమైనట్లు ఎలాంటి నివేదికలు అందలేదు.అయినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ, అలాగే కాఠ్మండులోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ, అక్కడ ఉన్న తమ పౌరుల భద్రతను, అలాగే వారిని సురక్షితంగా వెనక్కి రప్పించే ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.సహాయం కోసం తెలంగాణ పౌరులు ఈ క్రింది అధికారులను సంప్రదించవచ్చునిసూచించింది. ప్రైవేట్ సెక్రటరీ, రెసిడెంట్ కమిషనర్ లైజన్ హెడ్ వందన. ఫోన్: 91 9871999044. లైజన్ ఆఫీసర్ జి. రక్షిత్ నాయక్ ఫోన్: 91 9643723157.పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సిహెచ్. చక్రవర్తి.. ఫోన్: 91 9949351270. పౌరులందరూ అధికారిక ప్రకటనలను మాత్రమే అనుసరించాలని, ధృవీకరించని సమాచారాన్ని నమ్మవద్దని, ఇతరులకు పంపవద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో తన ప్రజల భద్రత, సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సందర్భంగా పేర్కొంది.

బంగారం ధరలు మరింత పైపైకి

న్యూఢిల్లీ, **సెప్టెంబర్ 10 ప్రజావినికిడి :**
:బంగారం కొనాలనుకునే వారికి వరుసగా షాక్ తగులుతోంది. బంగారం ధర ఆల్-టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 10, 300కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 01, 100కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు- 10 గ్రాములకు రూ. 1, 10, 450కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 01, 260కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 10, 300కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు- రూ. 1, 01, 100కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే కేజీకి వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లలో స్వల్ప మార్పులు ఉన్నా పెద్దగా తేడాలేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

సూపర్ సిక్స్ ఓ అట్టర్ ఫ్లాప్ సినిమా

ఆడని సినిమాకు విజయోత్సవాలా?
రైతులు,ప్రజల సమస్యలు పట్టని చంద్రబాబు
అబద్ధాలను అప్పగించడంలో చంద్రబాబు దిట్ట
అనంతపురం సభపై జగన్ విమర్శలు

అమరావతి **సెప్టెంబర్ 10 ప్రజావినికిడి :**
కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్.. అట్టర్‌ఫ్లాప్ సినిమా అని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ అనే.. అట్టర్ ఫ్లాప్ అయిన సినిమాకు బలవంతపు విజయోత్సవాలు జరుపుతున్నారు. అనంతపూర్‌లో ఇవాళ ఇదే చెప్పచోతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అబద్ధాలు, మోసాలు ఒక స్థాయిలోనే ఉంటాయి. కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పే వ్యక్తి చంద్రబాబు అని సెటైరికల్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో జగన్ మాట్లాడుతూ .... సూపర్ సిక్స్ అట్టర్ ప్లాప్ అని ప్రజలకు అర్థమైంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన అడ్వర్-టైజ్‌మెంట్.. ఇది ఏ లెవల్ మోసమో.. వాళ్ల అనుకూల మీడియాలో వచ్చిన అడ్వైర్-టైజ్‌మెంట్లను చూడండి. 50 ఏళ్ల వాళ్లకు పెన్షన్ తీసేశారు. ఆడబిడ్డ నిధి ఎగిరిపోయింది. మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి.. కనిపించడం లేదు. క్యాంటీన్లను ఇప్పుడు కొత్తగా సూపర్‌సిక్స్‌లో చేర్చారు. ఎన్నికలకు ముందు జగన్ ఇచ్చిన హామీలతో పాటు- అదనంగా ఇస్తానని చంద్రబాబు వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్‌కు ఈరోజు సూపర్ సిక్స్ పొంతన లేదు. ఇప్పుడు ఇచ్చేది కాకుండా రైతులకు అదనంగా రూ.20వేలు ఇస్తామన్నారు. తల్లికి వందనం కింద ఆంక్షలు లేకుండా ప్రతీ బిడ్డకు రూ.15వేలు ఇస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఏ ఊరికి పోవాలన్నా ఉచితం అని చెప్పారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. గతేడాది

ఎన్ని ఇచ్చారు. ఇప్పటి వరకు ఎన్ని ఇచ్చారు. ఆడబిడ్డ ధి పేరుతో నెలకు రూ.1500 ఇస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్లలో ప్రతీ మహిళకు 36వేలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి కింద రెండేళ్లలో ఒక్కో నిరుద్యోగికి రూ.72వేలు బాకీ పడ్డారు. 50 ఏళ్లు దాటిన మహిళలకు గతేడాది 48వేలు, ఈ ఏడాది 48 వేలు పెన్షన్లకు ఎగనామం పెట్టారు. మేము దిగిపోయే నాటికి 66,34,742 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఇప్పుడు 61,91,864 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఇది మోసం కాదా? చంద్రబాబు అని అడుగుతున్నాను. పీఎం కిసాన్ కాకుండా అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఇస్తామన్నారు. గతేడాది, ఈ ఏడాది కలిపి రైతులకు రూ.40వేలు బాకీపడ్డారు. తల్లికివందనం కింద 15వేలు ఇస్తామన్నారు. రూ.8వేలు, 9వేలు, 13వేలు ఇచ్చిన మాట వాస్తవం కాదా అని నిలదీసారు. ఇసుక దోపిడీ నడుస్తోంది. లిక్కర్ మాఫియా నడుస్తోంది. అమరావతి పేరిట మాపియా జరుగుతోంది. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం తగ్గుతోంది. చంద్రబాబు, ఆయన మాఫియాకు ఆదాయం పెరుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి కనిపిస్తోంది. ప్రజల జీవితాలు తగలబడుతుంటే.. రోమన్ చక్రవర్తి నీరోలా చంద్రబాబు ఫిడేల్ వాయిస్తున్నారు. సూపర్‌సిక్స్ పేరిట బలవంతపు సంబురాలు చేయిస్తున్నాడు. రాష్ట్ర చరిత్రలో కనివినీ ఎరుగని అధ్యాయం ఇది. చంద్రబాబు హయాంలో అప్పులు ఎగబాకాయి అని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్లలో ఇలా ఉండేదా ? మా పాలనలో రైతులు రోడ్డెక్కడం చూశారా... అని వైసిపి అధినేత వైఎస్.జగన్ ప్రశ్నించారు. తమ హయాంలో రైతులకు ఇబ్బంది అనేదే లేదు అని చెప్పారు. ఇలాంటి పరిస్థితికి.. చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలి అని విమర్శించారు. రెండు నెలలుగా రైతులు ఎరువులు దొరక్క అగచాట్లు- పడుతున్నారని, పగలు రాత్రి తేడా లేకుండా క్యూలైన్లలో నిలబడ్డారని అన్నారు. సిఎం సొంత జిల్లా.. ఆయన నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. సమయానికి ఎరువులు అందిస్తే రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దేనికని ప్రశ్నించారు. రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు.

బీసీసీఐకి ఉత్తరాఖండ్ హైకోర్టు నోటీసులు

ఉత్తరాఖండ్ హైకోర్టు బీసీసీఐకి మంగళవారం నోటీసులిచ్చింది. ఆ రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.12 కోట్లను క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్ దుర్వినియోగం చేసిందనే ఆరోపణలపై దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందించిన హైకోర్టు బీసీసీఐకి నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్ ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా ఆటగాళ్లకు అరటిపండ్ల కోసం రూ.35 లక్షలకు ఖర్చు చేశారని పిటిషనర్ ఆరోపించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్ ఆకౌంట్స్‌పై దర్యాప్తు కోరుతూ డెహ్రాడున్‌కు చెందిన సంజయ్ రావత్ సహా మరికొందరు హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషనర్లు క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్ ఆడిట్ రిపోర్ట్‌ను హైలైట్ చేస్తూ, అందులో ఖర్చులు చూసి షాక్‌కు గురైనట్లు పేర్కొన్నారు. కేవలం ప్లేయర్లకు అరటిపండ్లు అందించేందుకే రూ.35 లక్షలు ఖర్చైనట్లు ఆడిట్ రిపోర్ట్‌లో ఉన్నట్లు తెలిపారు. అందుకే ఆ రాష్ట్ర క్రికెట్ బోర్డు ఆడిట్ రిపోర్ట్‌పై దర్యాప్తు చేపట్టాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. క్రికెట్ డెవలప్‌మెంట్ కోసం కేటాయించిన ఆ నిధులను, కొందరు వ్యక్తిగత బెనిఫిట్ కోసం దుర్వినియోగం చేశారని అన్నారు. ఆహార ఖర్చుల ముసుగులో అసోసియేషన్ కోట్లు స్వాహా చేసిందని, రాష్ట్ర ఆటగాళ్లకు తగిన సౌకర్యాలు ఎప్పుడూ కల్పించలేదని పిటిషనర్లు ఆరోపించారు. కాగా, సింగిల్ బెంచ్ జస్టిస్ మనోజ్ తివారి ఈ పిటిషన్లపై వాదనలు విన్నారు. ఇక ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. రాష్ట్ర క్రికెట్ బోర్డు నిర్వహించే టోర్నమెంట్‌లకు కూడా బోర్డు భారీగా ఖర్చు చేసిందని ఆరోపించారు. ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా, రూ.6.4 కోట్లు ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఫీజులు, రూ.26.3 కోట్లు టోర్నమెంట్ల నిర్వహణ, ట్రైయల్ మ్యాచ్‌లు ఇతరత్రా అవసరాలకు ఖర్చు అయ్యింది. అయితే గతేడాది ఈ ఖర్చు రూ. 22.30 కోట్లే ఉంది. కాగా, ఇదే నెల 5న బోర్డుకు సంబంధించి మరో పిటిషన్ హైకోర్టుకు ముందుకు వచ్చింది. 2025 సీజన్‌కు సంబంధించి ఉత్తరాఖండ్ ప్రీమియర్ లీగ్‌లో టెండర్ల వ్యవహారంపైనా కోర్టులో వాదనలు జరిగాయి. టెండర్ల ప్రక్రియ సరైన విధానంలో జరగడం లేదని, కావాలని ఒకే కంపెనీకి టెండర్లు దక్కేలా చేస్తున్నారని క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్ ఉపాధ్యక్షుడు సురేంద్ర బండారి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై స్పందించిన హైకోర్టు దీనిపై తమ సమాధానం తెలపాలని జస్టిస్ నరేందర్, జస్టిస్ సుభాష్ బెంచ్ బీసీసీఐ, క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్ బోర్డు అధికారులకు నోటీసులు పంపించింది. అలాగే 2019లోనే క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్‌కు బీసీసీఐ గుర్తింపు లభించిందని, అప్పట్నుంచి రాష్ట్ర బోర్డుకు జాతీయ క్రికెట్ అసోసియేషన్ నుంచి రూ.22 కోట్లకు పైగా నిధులు వచ్చాయని ఉపాధ్యక్షుడు సురేంద్ర బండారి పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే ఆ నిధులను కొందరు అధికారులు తమ స్వార్థం కోసం పక్కదారి పట్టించారని ఆరోపించారు. అంతేకాకుండా అధికారులు అసోసియేషన్‌లో ఎలాంటి అభివృద్ధి చేయరని, ప్లేయర్లకు సరైన సౌకర్యాలు కల్పించరని అన్నారు. అందుకు బదులుగా ప్లేయర్లకు కేవలం నీళ్లు, అరటిపండ్లనే ఇస్తారని తెలిపారు.

అహ్మదాబాద్‌లో ఫైనల్

టీ20 ప్రపంచకప్ 2026 తేదీలు ఖరారు..!

ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు మ్యాచ్‌లు

భారత్, శ్రీలంక వేదికగా వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే. అయితే ఈ టోర్నీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ ఖరారు చేసినట్లు సమాచారం. ఈ మేరకు వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నీ జరగనున్నట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి చూస్తే.. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే.. ఈ పొట్టి ప్రపంచకప్ జరగనుంది! ఈ మెగా ఈవెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. ఈ ఈవెంట్‌లోని మ్యాచ్‌లు శ్రీలంకతో పాటు.. భారత్‌లో జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరగనున్నట్లు సమాచారం. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్ చేరితే.. శ్రీలంకలోని కొలంబోలో మ్యాచ్ జరుగుతుంది. టీ20 ప్రపంచకప్ 2026లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. అందులో ఇప్పటికే 15 టీమ్స్ ఖరారు అయ్యాయి. అవి భారత్, శ్రీలంక, అఫ్ఘానిస్థఆన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, యూఎస్ఏ, వెస్టిండీస్, న్యూజిలాండ్, పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, నెదర్లాండ్స్, ఇటలీ. మిగిలిన ఐదు జట్లు ఆఫ్రికన్, ఆసియా, తూర్పు ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్స్ నుంచి అర్హత సాధించనున్నాయి. 20 జట్లను మొత్తంగా నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. అందులో భాగంగా ప్రతి గ్రూప్‌లో ఐదేసి జట్ల చొప్పున ఉంటాయి. లీగ్ స్టేజ్‌లో ప్రతీ జట్టు 4 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. లీగ్ దశ ముగిసే సరికి.. ప్రతి గ్రూపులో టాప్-2లో నిలిచే జట్లు సూపర్-8కు క్వాలిఫై అవుతాయి. సూపర్-8 రౌండ్‌లో టాప్-4 జట్లు సెమీఫైనల్‌కు చేరుకుంటాయి. ఆ తర్వాత ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. ఈ ప్రపంచకప్‌లో మొత్తంగా 55 మ్యాచ్‌లు జరగనున్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్.. ఫిబ్రవరి, మార్చి మధ్యలోనే ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే జనవరి 11 నుంచి 31 వరకు భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డే, టీ20 సిరీస్‌లు జరుగుతాయి. ఐపీఎల్ విండో మార్చి 15 నుంచి 31 వరకు ఉంటుంది. దీంతో ఫిబ్రవరి మొదటి వారంలో టీ20 ప్రపంచకప్ ప్రారంభించి.. ఐపీఎల్ ప్రారంభం కాకముందే టీ20 ప్రపంచకప్‌ను ముగించే అవకాశం ఉంది.

ప్రాక్టీస్ సెషన్‌లో అభిషేక్ సిక్సర్ల వర్షం!

ఆసియా కప్ 2025 ప్రారంభానికి ముందు, యువ బ్యాటర్ అభిషేక్ శర్మ నెట్ సెషన్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. గంటపాటు సాగిన ప్రాక్టీస్‌లో 25 - 30 సిక్సర్లు బాదినట్లు సమాచారం. యూఏఈతో జరిగే తొలి మ్యాచ్‌లో దూకుడుగా ఆడాలనే సంకేతాలను టీమిండియా పంపింది. సూర్యకుమార్ యాదవ్ కూడా తమ వ్యూహాన్ని స్పష్టం చేశాడు. ఈరోజు రాత్రి భారత్, యూఏఈ తలపడనున్నాయి. తుది జట్టులో ఆల్‌రౌండర్లకు ఎక్కువ అవకాశం ఉంటుందని తెలుస్తోంది.ఆసియా కప్ 2025 ఆరంభ మ్యాచ్‌కు ముందే టీమిండియా యువ బ్యాటర్ అభిషేక్ శర్మ తన దూకుడు ప్రదర్శనతో అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆప్షనల్ నెట్ సెషన్‌లో అభిషేక్ ఒక్క గంటపాటు సాగిన బ్యాటింగ్‌లో 25 నుంచి 30 సిక్సర్లు బాదాడు. బౌండరీ బయటకు టార్గెట్‌గా పెట్టుకుని నెట్ ప్రాక్టీస్‌ను పూర్తిగా రేంజ్ హిట్టింగ్ ఎగ్జిబిషన్‌లా మార్చేశాడు.ఈ ప్రాక్టీస్ సెషన్‌లో సీనియర్లలో కొందరు విశ్రాంతి తీసుకున్నా, యాభై సిక్సర్లతో స్పాట్‌లైట్ మొత్తాన్ని తన వైపు తిప్పుకున్నాడు అభిషేక్. యూఏఈపై తొలి మ్యాచ్‌కు ముందు టీమిండియా లక్ష్యమేంటో అభిషేక్ నెట్ సెషన్‌తో చెప్పేసింది. స్కిప్పర్ సూర్యకుమార్ యాదవ్ కూడా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తన దూకుడు యత్నాలపై స్పష్టతనిచ్చాడు. అందుకోసమే అభిషేక్ శర్మ ప్రాక్టీస్ సెషన్‌లో జస్ప్రిత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా లాంటి బౌలర్లను ఎదుర్కొంటున్నాడు."అగ్రెషన్ లేకుండా ఈ ఆట ఆడటం అసంభవం. మేము మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు ఎప్పుడూ అగ్రెషన్‌తోనే ఉంటాం. నేను కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నాను.. ఫ్రంట్‌ఫుట్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నాం" అని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఈ రోజు రాత్రి దుబాయ్ వేదికగా భారత్ - యూఏఈ మధ్య మ్యాచ్ జరగనుంది. మ్యాచ్ ప్రారంభానికి ముందే టీమిండియా తన వ్యూహం చెప్పేసింది. కేవలం హిట్టింగే టార్గెట్‌గా భారత్ బరిలోకి దిగే అవకాశం ఉంది. అందుకోసమే ప్లేయింగ్ 11లో కూడా ఆల్‌రౌండర్లకే ఎక్కువ ప్రాధాన్యత కల్పించనున్నారు. ఎనిమిదో స్థానం వరకూ బ్యాటింగ్ ఆడించాలి అని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చూస్తున్నాడు. అభిషేక్ శర్మతో పాటు ఓపెనింగ్ దిగేది ఎవరు అనేదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారనుంది. సంజూ శాంసన్‌కు అవకాశం ఇస్తారా లేక శుభమన్ గిల్‌ను పంపిస్తారా అనే దానిపై క్లారిటీ లేదు. ఎనిమిదో స్థానం వరకూ ఆడాలంటే జితేశ్ శర్మని జట్టులో తీసుకునే అవకాశం కూడా లేకపోలేదు. మొత్తానికి భారత్ ప్లేయింగ్ 11లో ఎవరు ఉంటారనే దాని కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.టీమిండియా జట్టు అంచనా అభిషేక్ శర్మ, శు భమన్ గిల్ , తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, శివమ్ దుబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ / సంజూ శాంసన్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రిత్ బుమ్రా, అర్షదీప్ సింగ్.

ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్థాన్ బోణీ

ఆసియా కప్ లో ఆఫ్ఘనిస్థాన్ శుభారంభం చేసింది. మంగళవారం టోర్నీ ఓపెనర్ గా హాంకాంగ్ తో జరిగిన మ్యాచ్ లో 94 పరుగులతో విజయం సాధించింది. అబుదాభిలోని షేక్ జయేద్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 188 పరుగులు చేసింది. ఓపెనర్ సాదిఖుల్లా అటల్ స్టన్నింగ్ అజేయ ఫిఫ్టీ (52 బంతుల్లో 73 నాటౌట్, 6 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో ఆయుష్ శుక్లా, కించిత్ షాకు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం భారీ ఛేజింగ్ లో బరిలోకి దిగిన హాంకాంగ్.. ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 94 పరుగులు మాత్రమే చేసి, 94 పరుగులతో పరాజయం పాలైంది. బాబర్ హయాత్ (39) టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఫజల్ హక్ ఫరూఖీ, గుల్బదిన్ నయిబ్ రెండేసి వికెట్లతో హాంకాంగ్ పతనాన్ని శాసించారు. దీంతో గ్రూప్-బిలో తొలి విజయాన్ని ఆఫ్ఘాన్ దక్కించుకున్నట్లయ్యింది. టోర్నీలో తర్వాతి మ్యాచ్ బుధవారం ఆతిథ్య యూఏఈ, ఇండియా మధ్య జరుగుతుంది.టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘాన్ కు శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే విధ్వంసక రహ్మనుల్లా గుర్బాజ్ (8), ఇబ్రహీం జద్రాన్ (1) వికెట్లను కోల్పోయింది. ఈ దశలో వెటరన్ మహ్మద్ నబీ (33) తో కలిసి అటల్ ఇన్నింగ్స్ ను నిర్మించాడు. వీరిద్దరూ వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు కొడుతూ, వేగంగా పరుగులు జత చేశారు. మూడో వికెట్ కు 51 పరుగులు జతయ్యాక నబీ ఔటయ్యాడు. నయిబ్ (5) విఫలమైనా, అజ్మతుల్లా ఒమర్జాయ్ (21 బంతుల్లో 53, 2 ఫోర్లు, 5 సిక్సర్లు) తో కలిసి అటల్ ఆఫ్ఘాన్ కు భారీ స్కోరు అందించాడు. స్లాగ్ ఓవర్లలో వీరిద్దరూ సిక్సర్లతో రెచ్చిపోవడంతో ఆఫ్ఘాన్ అనుకున్నదానికంటే భారీ స్కోరు సాధించింది. భారీ టార్గెట్ ను చూసి బెంబేలెత్తిపోయిన హాంకాంగ్ చేతులెత్తేసింది. పేరుకు హాంకాంగ్ టీమ్ అయినప్పటికీ, మెజారిటీ ఇండియా, పాక్ సంతతి ప్లేయర్లే ఈ జట్టు తరపున ఆడుతున్నారు. అయితే ఆఫ్ఘాన్ కట్టుదిట్టమైన బౌలింగ్ కు వీరివద్ద సమాధానం లేకుండా పోయింది. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోతూ, మ్యాచ్ ను ఎప్పుడో ఆఫ్ఘాన్ కు అప్పగించింది.బాబర్ కాస్త పోరాటం చేయడంతో వంద పరుగుల మార్కు దగ్గరగా వెళ్లింది. ఈ ఫలితంతో ఆఫ్ఘాన్ కు ఈ టోర్నీలో తొలి విజయాన్ని సాధించింది. బౌలింగ్ లో ఒక వికెట్ తీసి, అర్ధ సెంచరీ చేసిన ఒమర్జాయ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

పృథ్వీ షాకు కోర్టు జరిమానా

టీమిండియా క్రికెటర్ పృథ్వీ షాకు ముంబై కోర్టు షాకిచ్చింది. ముంబైలోని డిండోషి సెషన్స్ కోర్టు క్రికెటర్‌కు రూ.100 జరిమానా విధించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ సప్నా గిల్ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించని కారణంగా, బదులు ఇవ్వకపోవడంతో కోర్టు చర్యలు చేపట్టింది. కోర్టు గతంలో పృథ్వీ షాకు కౌంటర్ దాఖలు చేయడానికి చివరి అవకాశం ఇచ్చింది. అయినప్పటికీ అతని నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఫిబ్రవరి 2023న పృథ్వీ షా, సప్నా గిల్ మధ్య వివాదం జరిగింది. ముంబైలోని అంధేరి ప్రాంతంలోని ఒక పబ్లో పృథ్వీ షా, సప్నా గిల్ గొడవ పడ్డారు. సప్నా గిల్ తన స్నేహితురాలు పృథ్వీ షాతో సెల్ఫీ కోరిందని, క్రికెటర్ దానిని తిరస్కరించడంతో పాటు ఫోన్ లాక్కుని విసిరేశాడని ఆమె ఆరోపించారు. ఆ తర్వాత సప్నా గిల్ జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించగా క్రికెటర్ షా, అతని స్నేహితులు తనపై దాడికి యత్నించారని, లైంగిక వేధింపులకు పాల్పడ్డారని సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ తీవ్రమైన ఆరోపణలు చేయడం కలకలం రేపింది. ఘటన తర్వాత తాను పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి నిరాకరించారని సప్నా గిల్ ఆరోపించింది. ఆ తర్వాత ఆమె అంధేరిలోని మెజిస్ట్రేట్ కోర్టులో దీనిపై పిటిషన్ దాఖలు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో ఆలస్యం జరిగిందని ఏప్రిల్ 2024లో మెజిస్ట్రేట్ కోర్టు భావించింది, కాని ఆరోపణలు తీవ్రమైనవి, కాబట్టి విచారణ అవసరమని అభిప్రాయపడింది. సిఆర్పిసి సెక్షన్ 202 కింద విచారణ జరిపి నివేదిక సమర్పించాలని శాంతాక్రూజ్ పోలీసులనుట్ కోర్టు ఆదేశించింది. తనకు వ్యతిరేకంగా నమోదైన పిటిషన్‌కు పృథ్వీ షా బదులివ్వకపోవడాన్ని సెషన్స్ కోర్టు తీవ్రంగా పరిగణించి, క్రికెటర్‌కు జరిమానా విధించింది. మరోవైపు దర్యాప్తు నివేదిక ఈ కేసులో మరింత కీలకం కానుంది. బాధితురాలిగా చెప్పుకుంటున్న సప్నా గిల్ తరపున వాదిస్తున్న లాయర్ అలీ కాషిఫ్ ఖాన్ దేశ్ముఖ్ మాట్లాడుతూ.. ముంబైలోని డిండోషి సెషన్స్ కోర్టు భారత క్రికెటర్ పృథ్వీ షాకు రూ.100 జరిమానా విధించింది. ఇన్‌ఫ్లూయెన్సర్ సప్నా గిల్ ఫైల్ చేసిన క్రిమినల్ రివిజన్ పిటిషన్లో పదేపదే తన సమాధానం ఇవ్వకుండా దాటవేస్తున్నందుకు షా మీద కోర్టు చర్యలు తీసుకుంది. సప్నా గిల్ ఫిబ్రవరి 2023లో ముంబైలోని అంధేరిలో ఉన్న ఒక పబ్లో పృథ్వీ షా, అతడి స్నేహితులు తనను కొట్టారని, లైంగిక వేధింపులకు పాల్పడ్డారని తీవ్ర ఆరోపణలు చేసింది. విచారణ చేపట్టిన కోర్టు క్రికెటర్ వివరణ కోరుతూ షాకు చాలాసార్లు సమన్లు పంపించింది. కానీ సప్నా గిల్ చేసిన ఆరోపణలపై కోర్టు ఇచ్చిన సమన్లకు పృథ్వీ షా స్పందించలేదు. కోర్టు మరోసారి గడువు ఇచ్చిందని, త్వరలోనే తన క్లయింట్ కు న్యాయం జరుగుతుందని దేశ్ముఖ్ అన్నారు. విచారణను వాయిదా వేయడం క్రికెటర్ షా ప్లాన్ అని సప్నాగిల్ లాయర్ దేశ్ముఖ్ అన్నారు. షా తన దుష్ప్రవర్తనపై ఖచ్చితమైన సమాధానం ఇవ్వలేకపోతున్నాడు. ఈ కేసు తదుపరి విచారణ డిసెంబర్ 16కు వాయిదా పడినట్లు ఆయన తెలిపారు.

తండ్రి అయిన వరుణ్ తేజ్...

మగ బిడ్డకు జన్మనిచ్చిన లావణ్య..

మెగా కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. ప్రముఖ నటుడు వరుణ్ తేజ్, ఆయన సతీమణి, నటి లావణ్య త్రిపాఠి తల్లిదండ్రులయ్యారు. హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య ఓ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ వార్త తెలియగానే మెగా అభిమానులు, సినీ ప్రముఖుల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.విషయం తెలిసిన వెంటనే మెగాస్టార్ చిరంజీవి తన కొత్త చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు' షూటింగ్ నుంచి నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ వరుణ్ తేజ్, లావణ్యలను కలిసి తన అభినందనలు, ఆశీస్సులు అందజేశారు. కుటుంబంలోకి కొత్త సభ్యుడి రాక పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రస్తుతం తల్లీబిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.వరుణ్, లావణ్యల ప్రేమ వివాహం గతేడాది జరిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు తమ కుటుంబంలోకి చిన్నారి అడుగుపెట్టడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ శుభవార్తతో కొణిదెల కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంది.

నిర్మాతగా శర్వానంద్ కొత్త ఇన్నింగ్స్..

'ఓమీ' ప్రొడక్షన్ హౌస్ ప్రారంభం!

టాలీవుడ్‌లో ఫ్యామిలీ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు శర్వానంద్ ఇప్పుడు నిర్మాతగా సరికొత్త ప్రయాణాన్ని ఆరంభించారు. ఆయన 'ఓమీ' పేరుతో ఒక నిర్మాణ సంస్థను స్థాపించారు. ఈ సంస్థను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శర్వానంద్ తన భవిష్యత్ ప్రణాళికలను మీడియాకు వివరించారు.'ఓమీ' అనేది కేవలం ఒక బ్రాండ్ మాత్రమే కాదని, భవిష్యత్ తరాల కోసం ఒక దార్శనికతతో దీనిని ప్రారంభిస్తున్నట్లు శర్వానంద్ తెలిపారు. నిబద్ధత, మంచి సంకల్పం, బాధ్యతలతో కూడిన ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సంస్థ ద్వారా సృజనాత్మకత, ఐక్యత, సుస్థిరత వంటి విలువలకు ప్రాధాన్యతనిస్తూ 100 శాతం సహజమైన కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.ఇప్పటివరకు వెండితెరపై చెప్పని కథలను తన నిర్మాణ సంస్థ ద్వారా చెప్పేందుకు ప్రయత్నిస్తానని శర్వానంద్ పేర్కొన్నారు. నటీనటులు, సృజనాత్మక నిపుణులను ఏకతాటిపైకి తీసుకొచ్చే వేదికగా 'ఓమీ' నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. కేవలం సినిమాలు నిర్మించడమే కాకుండా, ఆరోగ్యం, ప్రకృతితో మమేకమయ్యే జీవనశైలిని ప్రోత్సహించడం కూడా తమ సంస్థ ఉద్దేశమని ఆయన వెల్లడించారు. ఈ కొత్త పయనంతో చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసేందుకు శర్వానంద్ సిద్ధమయ్యారు.

పొట్టి డ్రెస్సులో అనన్య లుక్..

గ్లామర్‌కి కొత్త డెఫినిషన్

టాలీవుడ్‌లో తన సింపుల్ అండ్ న్యాచురల్ యాక్టింగ్‌తో గుర్తింపు తెచ్చుకున్న అనన్య నాగళ్ల, ఇప్పుడు సోషల్ మీడియాలో తన ఫ్యాషన్ స్టైల్‌తోనూ కుర్రాళ్ళ దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోలు దీనికి నిదర్శనం. మెటాలిక్ సిల్వర్ డ్రెస్‌లో స్పార్క్‌లా మెరిసిపోయిన అనన్య, పవర్ మోడ్‌లో ఉన్నట్లు చెప్పుకుంటూ ఈ ఫోటోషూట్‌ను పంచుకుంది. క్యాజువల్ గానే కాకుండా స్టైలిష్ గా కనిపించే ఈ లుక్‌లో ఆమె కాన్ఫిడెన్స్ స్పష్టంగా కనిపించింది. రెడ్ లగ్జరీ కార్‌తో చేసిన ఫొటోషూట్, గ్లామర్‌ని కొత్త స్థాయికి తీసుకెళ్లింది. డ్రెస్ కాంబినేషన్, మేకప్, హెయిర్ స్టైల్ అన్నీ కలిపి అనన్య వ్యక్తిత్వాన్ని హైలైట్ చేశాయి. ఈ లుక్‌ను చూసిన అభిమానులు సోషల్ మీడియాలో మంచి రియాక్షన్స్ ఇస్తూ, "గ్లామరస్, క్లాసీ" అంటూ కామెంట్లు చేస్తున్నారు. అనన్య నాగళ్ల కెరీర్ విషయానికి వస్తే, ఆమె "మల్లేశం" సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టి నటనలో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. ఆ తర్వాత "వకీల్ సాబ్"లో పవన్ కళ్యాణ్ పక్కన కనిపించి అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణమైన పాత్రలనుంచి సీరియస్ రోల్స్ వరకు చేస్తూ తనలోని వైవిధ్యాన్ని చూపించడంలో ఆమె విజయవంతమైంది. ఇక ఇటీవల అనన్య కొన్ని వెబ్ ప్రాజెక్టులు, సినిమాలతో బిజీగా గడుపుతోంది. తనకంటూ ప్రత్యేకమైన అభిమాన వర్గాన్ని కూడా సొంతం చేసుకుంది. యాక్టింగ్ మాత్రమే కాకుండా, ఫ్యాషన్ ఫీల్డ్‌లోనూ తనదైన గుర్తింపును తెచ్చుకోవాలని ప్రయత్నిస్తోంది. అందుకే తరచూ ఇలాంటి కొత్త లుక్స్‌తో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటోంది.

నయనతారకు నోటీసులు పంపిన మద్రాస్ హైకోర్టు

ప్రముఖ సినీ నటి, లేడీ సూపర్‌స్టార్‌గా పేరు పొందిన నయనతార న్యాయపరమైన చిక్కుల్లో పడ్డారు. ఆమె జీవితం ఆధారంగా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్' అనే డాక్యుమెంటరీ తాజా వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఈ డాక్యుమెంటరీలో తమ సినిమాలకు చెందిన క్లిప్పులను అనుమతి లేకుండా ఉపయోగించుకున్నారని ఇద్దరు నిర్మాతలు కోర్టును ఆశ్రయించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే, ఈ డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సినిమాకు సంబంధించిన కొన్ని క్లిప్పులను, 'నాన్ రౌడీ ధాన్' చిత్రానికి చెందిన తెర వెనుక ఫుటేజీని తమ అనుమతి లేకుండా ఉపయోగించుకున్నారని ఆయా చిత్రాల నిర్మాతలు ఆరోపిస్తున్నారు. ఇది కాపీరైట్ నిబంధనలను ఉల్లంఘించడమేనని వారు పేర్కొన్నారు.దీంతో 'చంద్రముఖి' నిర్మాత ఏపీ ఇంటర్నేషనల్, 'నాన్ రౌడీ ధాన్' నిర్మాత అయిన నటుడు ధనుష్‌కు చెందిన నిర్మాణ సంస్థ కలిసి మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. బుధవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, నయనతారతో పాటు ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌కు కూడా నోటీసులు జారీ చేసింది. ఈ వివాదంపై అక్టోబర్ 6వ తేదీలోగా తమ వివరణ సమర్పించాలని ఆదేశించింది.న్యాయస్థానం ఆదేశాలతో ఈ వ్యవహారం కోలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ నోటీసులపై నయనతార, నెట్‌ఫ్లిక్స్ ఏ విధంగా స్పందిస్తాయో వేచి చూడాలి.



ఓజీ స్పెషల్ : 33 అవతార్‌లో పవన్ కళ్యాణ్..!

విడుదలకు మరో రెండు వారాల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో థియేటర్ల వద్ద హడావిడి మొదలు అయింది. ఈ సినిమా విడుదల సందర్భంగా పవన్ ఫ్యాన్స్ భారీ కటౌట్స్ను ప్లాన్ చేస్తున్నారు. ప్రతి హీరో ఫ్యాన్స్, నిర్మాతలు కటౌట్స్‌ను ఏర్పాటు చేయడం మనం చూస్తూ ఉంటాం. కానీ ఓజీ సినిమా థియేటర్ వద్ద ఉండబోతున్న కటౌట్‌లు చాలా స్పెషల్ అంటూ పవన్ ఫ్యాన్స్ బల్ల గుద్ది మరీ బరాబర్ చెబుతున్నారు. కూకట్‌పల్లిలో భారీ కటౌట్‌ల ఏర్పాటు హైదరాబాద్ కూకట్‌పల్లి విశ్వనాథ్ థియేటర్ వద్ద ఏకంగా 33 కటౌట్‌లను పవన్ కళ్యాణ్ అభిమానులు ఏర్పాటు చేయబోతున్నారు. పవన్ కళ్యాణ్ ఇప్పటి వరకు అన్ని సినిమాల్లో నటించలేదు. కానీ కొన్ని పొలిటికల్ కటౌట్‌లు, కొన్ని గెస్ట్ రోల్స్ పోషించిన కటౌట్‌లను ఏర్పాటు చేయబోతున్నారు. ఇప్పటి వరకు పవన్ నటించిన ప్రతి సినిమా నుంచి ఒక కటౌట్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. జనసేనానిగా ఒక కటౌట్, ఉప ముఖ్యమంత్రిగా ఒక కటౌట్ ఇలా మొత్తంగా పవన్ కళ్యాణ్‌కి సంబంధించిన 33 కటౌట్‌లను ఏర్పాటు చేయడం ద్వారా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకోబోతున్నారు. ఒక్క హీరోకు 33 కటౌట్‌లను ఇప్పటి వరకు ఏ ఒక్క హీరోకు లేదా హీరోయిన్‌కి అభిమానులు పెట్టలేదు. కనుక పవన్ ఓజీ సినిమా విడుదల సందర్భంగా ఫ్యాన్స్ పెట్టబోతున్న కటౌట్‌లు రికార్డ్‌ను నమోదు చేయబోతున్నారు.

3డీ యానిమేషన్ మూవీ 'వాయుపుత్ర'..

ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన 3డీ యానిమేషన్ చిత్రం మహావతార్ నరసింహ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. కేవలం రూ.40 కోట్ల బడ్జెట్ తో రూపొందిన ఆ సినిమా.. ఇప్పటి వరకు రూ.300 కోట్లకు పైగా కలెక్షన్స్ సొంతం చేసుకుని సత్తా చాటుతోంది. ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయ్యి.. ఇప్పుడు అనేక రికార్డులు కొల్లగొడుతోంది. అయితే కన్నడ సినీ ఇండస్ట్రీ నిర్మించిన ఆ సినిమా పాన్ ఇండియా రేంజ్ లో అదరగొడుతోంది. ఇప్పుడు టాలీవుడ్ లో కూడా యానిమేషన్ చిత్రాల సందడి మొదలైంది. ప్రముఖ సితార ఎంటర్టైన్మెంట్స్ సంస్థ 3డీ యానిమేషన్ వాయుపుత్ర సినిమా నిర్మిస్తున్నట్లు ప్రకటించింది. ఫస్ట్ లుక్ పోస్టర్, రిలీజ్ మంత్ ను కూడా అనౌన్స్ చేసింది. %సూశ్రీంశీ =ఘు౦% – మెగా గుడ్ న్యూస్ చెప్పిన వరుణ్ తేజ్ సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మిస్తున్న ఆ సినిమాను చందు మొండేటి తెరకెక్కిస్తున్నారు. డివోషనల్ జోనర్ లో కార్తికేయ మూవీతో మంచి హిట్ అందుకున్న ఆయన ఇప్పుడు వాయుపుత్ర మూవీ చేస్తుండడం విశేషం. 2026 దసరా సందర్భంగా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కానుంది చిత్రం. అయితే వాయుపుత్ర అనౌన్స్మెంట్ పోస్టర్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారి.. ఓ రేంజ్ లో అందరినీ ఆకట్టుకుంటోంది. హనుమంతుడు కొండపై నిలబడి, దహనమవుతున్న లంకను చూస్తున్న పవర్ ఫుల్ పోస్టర్.. సినిమా ద్వారా మేకర్స్ అందించాలనుకుంటున్న ఇతిహాస స్థాయి, ఆధ్యాత్మిక లోతును ఆడియన్స్ కు క్లియర్ గా అర్థమయ్యేలా చెబుతోంది. కేవలం సినిమా కాదు, థియేటర్లను దేవాలయాలుగా మార్చే పవిత్ర దృశ్యంగా కనిపిస్తోంది. మునుపెన్నడూ లేని విధంగా భక్తి పారవశ్యంలో ఆడియన్స్ ను ముంచేయడానికి సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613